## ప్రమాదాల నివారణకు భద్రతా సూత్రాలను పాటించాలి : శంకర్ రాజ్

**కంటోన్మెంట్,నవంబర్ 16 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు రోడ్డు భద్రతా సూత్రాలను తప్పని సరిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసిపి జి.శంకర్‌రాజ్ తెలిపారు. గురువారం కంటోన్మెంట్ డిపోలో డ్రైవర్లకు, కండక్టర్లకు రోడ్డు భద్రతలపై నిర్వహించిన అవగాహన సదసు ్సలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల నివారణకు ఏకాగ్రతతో విధులు నిర్వ హించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పని సరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమెహన్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ట్రాఫిక్ ఏసిపి శంకర్‌రాజ్ తదితరులు



# హైదరాబాద్ వార్త

# కారుకు కష్టం.. దానం ఆగం...

### టఫ్ ఫైట్‌లో కారు పల్టీ కొట్టనుందా..!
### ఖైరతాబాద్‌లో గులాబీ కోటకు బీటలు

**హైదరాబాద్, నవంబరు 16 ప్రభాతవార్త**

ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల్లో గెలిచేం దుకు ప్రధాన పార్టీలు హోరా హోరీగా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దివంగత మాజీ సిఎల్పీ నాయకుడు పిజెఆర్ కుమార్తె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయా రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్, బిజెపి నుంచి చింతల రామచంద్రారెడ్డి పోటీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండంతో ఆయా పార్టీ ల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కాగా, ఖైరతాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు కాంగ్రెస్ అభ్యర్థి పిజెఆర్ కుమార్తె విజయారెడ్డి గట్టిపోటీ ఇస్తుండడంతో దానం కలవర పడుతున్నారు. ఆయన ప్రచారానికి ఏదో మొక్కుబడి గా కొంత మంది కార్యకర్తలు హాజరవుతుండడంతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఓటర్లు కారును బేఖా తర్ చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. దానం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. మార్పును కోరుకుంటున్న ప్రజలు ఎమ్మెల్యేను వ్యతి రేకిస్తున్నారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు కనిపిస్తుంది. ఇక్కడ కాంగ్రెస్ గాలి వీస్తోంది. నియోజవకర్గంలో ఇక్కడ కొందరు నాయకులు తీరుతో గులాబీ జెండా ను పక్కన పెడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గంలో ద్వితీయశ్రేణి నాయకుల్లో కొం దరు పార్టీని వీడుతుండడం ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు కార్యకర్తలే పేర్కొంటున్నారు.

దానం నాగేందర్ గెలవకూడదన్న ఉద్దేశంతో వ్యతిరేక ఓటర్లు అందరూ ఏకమై సైలెంట్‌గా కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి విజయారెడ్డికి మద్దతు ఇవ్వాలని చూస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటు న్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పట్టుకోల్పో తుందని ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది. నాయకుల మధ్య సమన్వయ లోపం కారణంగారోజురోజుకు పార్టీ బలహీనపడుతున్నది. దానం నాగేందర్‌తోపాటు ఆయన అనుచరులు ఒం టెద్దు పోకడలతో కేడర్ విసిగిపోయి వేరే పార్టీల్లోకి జంప్ అవుతున్నట్లు పార్టీ కార్యకర్తలే అంటున్నారు. ఎమ్మెల్యే చుట్టూ ఎప్పుడు భూకబ్జాదారులు, పైరవీ కారులు ఉంటారనే టాక్ ఉంది. అధిష్టానం చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని కార్యకర్తలు కోరుతున్నారు. దానం ప్రచారానికి కార్యకర్తలు అంతంత మాత్రంగానే వస్తుండడంతో చేసేది ఏమి లేక ప్రచారానికి పెయిడ్ వర్కర్లతో సరిపెట్టుకునే పరిస్థితి నెలకొంది. నాగేందర్ కూడా బస్తీల్లో అంతంత మాత్రంగానే ప్రచారం నిర్వస్తుండడానికి కారణం ఐదేళ్లలో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండడంతో బస్తీలకు వెళితే ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతో ఎక్కువ శాతం కాలనీల్లో ఆయన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా పార్టీ అభ్యర్థి దానం కిందిస్థాయి కార్యకర్తల్ని అసలు పట్టించుకోవడం లేదని, వారు తన దగ్గరికి వచ్చినా చూసీచూడనట్లుగా వ్యవహరి స్తుండడంతో వీరు తీవ్ర ఆగ్రహంతో ఉండి ఎన్నికల్లో తమ ప్రతాపాన్ని చూపిస్తామని బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఈయన వైఖరిలో మార్పు రాక పోతే ఎన్నికల్లో పార్టీ భారీ మూల్యమే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఓవైపు విజయారెడ్డి తోపాటు, ప్రత్యర్థులు కాలనీలు, బస్తీల్లో విస్తృతంగా పర్యటిస్తుండగా..దానం మాత్రం గెలుస్తాననే అతి ధీమాతో మంతనాలకే కాలం గడుపుతూ బయటకు రావడంలేదని కొందరు పేర్కొంటున్నారు. దానం వ్యహార శైలి నచ్చక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దఎత్తున ప్రజలు తమ మద్దతు పలుకు తున్నారు. అధికార పార్టీ చెప్పిన హామీలకన్నా కాం గ్రెస్ ఇస్తున్న గ్యారెంటీలను ప్రజలు విశ్వసిస్తున్నట్లు విజయారెడ్డి ప్రచారంలో చెబుతున్నారు.

**భజనపరుల చేతిలో కీలుబొమ్మలా దానం..**

దానం నాగేందర్ ఒంటెద్దు పోకడలు, వ్యవహార శైలితో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి దూరమవుతున్నారు. పార్టీకి ఇంత నష్టం జరుగుతున్నా ఎమ్మెల్యేలో ఏమాత్రం మార్పు లేకుండా గెలుస్తాననే ధీమాతో ఉండడం పట్ల కార్య కర్తలు విస్మయానికి గురవుతున్నారు. కొందరు భజనపరులతోపాటు కొందరు నాయకులు, పైరవీ కారుల చేతిలో కీలుబొమ్మలా మారి వారు చెప్పిన మాటలు నమ్ముతుండడంతో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు పేర్కొంటున్నారు. దానంపై తీవ్ర ఆగ్రహంతోఉన్న నాయకులు, కార్యకర్తలు ఆయనను ఓడించేందుకు తమ ప్రయత్నాల్ని ముమ్మరం చేసినట్లు ప్రచారం ఉంది.



శ్రీశైలంగౌడ్‌కు మద్దతు తెలుపుతున్న కార్మికులు

### సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా : కూన శ్రీశైలంగౌడ్

**నిజాంపేట్, నవంబర్ 16, ప్రభాతవార్త :** ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి తనను గెలిపించాలని సూపర్‌మ్యాక్స్ కంపెనీ కార్మికు లను బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కోరారు. గురువారం కార్మికులతో కూన శ్రీశైలంగౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డా. ఎస్.మల్లారెడ్డి సమా వేశమయ్యారు. ఎన్నో రోజులుగా కార్మికులు దీక్షచేస్తున్నా బిఆర్ఎస్ అభ్యర్థి పట్టించుకోలేదని, సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే నివాసానికివెళ్తే సరైన విధంగా స్పందించలేదని సూపర్ మ్యాక్స్ కార్మికులు కూన శ్రీశైలంగౌడ్‌కు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా కార్మికులకు అండగా ఉంటానన్నారు. సూపర్ మ్యాక్స్ కార్మికుల సమస్యలను తాను గెలిస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు రావల్సిన ప్రతీ పైసా ఇప్పిస్తానని, సూపర్ మ్యాక్స్ కార్మికుల గురించి మేని ఫెస్టోలో పెడతానని చెప్పారు. అనంతరం సూపర్‌మ్యాక్స్ కార్మికులు శ్రీశైలంగౌడ్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ మ్యాక్స్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సర్వమత హితం.. బిఆర్ఎస్ విధానం : ఎమ్మెల్యే వివేకానంద

**నిజాంపేట్, నవంబర్ 16, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధి బాచుపల్లి కమ్యూనిటీ హాల్‌లో ఎన్ఎంసి పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం సహవాస కూడిక కార్యక్రమంలో నిజాంపేట్ పాస్టర్స్ ఫెలోషిప్‌వారు ఎమ్మెల్యే కెపి వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏక గ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కులమతాలకు అతీతంగా పండుగలకు రాష్ట్రస్థాయి గుర్తింపునిస్తూ క్రిస్మస్‌గిఫ్ట్, బతుకమ్మ చీరల పంపిణీ, రంజాన్ తోఫాలతో సర్వమత హితాన్ని కోరుకునే నాయకుడు సీఎం కెసిఆర్ అని అన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాస్టర్ అసోసి యేషన్ అధ్యక్షుడు జాషువా, బాచుపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు యోహూసువా, ప్రధానకార్యదర్శి సామ్యూల్, నిజాంపేట్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జ్యోతిబాబు, ప్రధాన కార్యదర్శి రమేష్, క్యాసీసీప ప్రధాన కార్యదర్శి కె.అబ్రహం, మిస్టర్ మైనారిటీ అధ్యక్షులు రవికుమార్, క్రిస్టియన్ మైనారిటీ కో ఆప్షన్ సభ్యులు వాణి, పాస్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ...

**పేట్‌బషీరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో హక్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎమ్మెల్యే కెపి వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానంచేశారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లా డుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా మైనార్టీలకు ప్రాధాన్యత నిస్తూ వారి సంక్షేమానికి పాటుపడిన పార్టీ కేవలం బిఆర్ఎస్ మాత్రమేన న్నారు. మన సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించి ఆశీర్వదించాలన్నారు. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఓటర్లు ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి మూడవసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్‌హక్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ షఫిక్, ఉపాధ్యక్షులు మహమ్మద్ సలీం, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సద్దాం హుస్సేన్, షేక్ ఫరీద్, మహమ్మద్ రజాక్, మహమ్మద్ ఖాసీమ్, మహమ్మద్ సయ్యద్, మహమ్మద్ అజం, మహమ్మద్ రఫీక్, అబ్దుల్ కరీం, మహమ్మద్ మహబూబ్, మహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి చేశా ఆదరించండి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



మాట్లాడుతున ్న మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశానని ఆదరించి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ మూసాపేట్ డివిజన్‌లలో వివిధ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని, మరొకసారి ఆదరించి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఏ సమస్య వచ్చినా సత్వర పరిష్కారానికి కృషి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మూసాపేట్ డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం: బండి రమేష్

**వివేకానందనగర్‌కాలనీ, నవంబరు 16 ప్రభాతవార్త:** కూకట్‌పల్లి నియో జక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ అభ్యర్థి బండి రమేష్ దీమా వ్యక్తం చేశారు. గురువారం కూకట్‌పల్లి నియోజక వర్గంలోని శ్రీకాకుళం బస్తీ, విజ్ఞాన్‌పురి, మైత్రినగర్, సాయిబాబానగర్ కాలనీ, దయార్‌గూడ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు డాక్టర్ సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, హర్షద్ షేక్, యోనుస్, సయ్యద్ హైమద్, బాకీ నిజామొద్దీన్, కుశ్రు తదతరులు పాల్గొన్నారు.



బండి రమేష్ సమక్షంలో పార్టీలో చేరిన వైఎస్సార్ టిపి నేత అశోక్





పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు, మహేందర్‌రెడ్డి తదితరులు

## "లివ్ ఫర్ ఏ లెగసీ" పుస్తకావిష్కరణ

### హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:** ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డా. చిన బాబు సుంకనపల్లి రచించిన "లివ్ ఫర్ ఏ లెగసీ "పుస్తకాన్ని మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. బుధవారం రాత్రి నగరంలోని జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ డిజిపిలు మహేందర్‌రెడ్డి, గౌతంసవాంగ్, స్వరన్‌జిత్‌సేన్, ఆర్టీసి ఎండీ సజ్జనార్ తదితరులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం, రోజువారీ వ్యాయామం చేయడం, మంచి ఆహారం తీసుకోవడం వంటివి చేస్తే దాని నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. క్యాన్సర్ అంటే ఒకప్పుడు మరణశిక్ష అనుకునేవారని కానీ ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈకార్యక్రమంలో సహ రచయిత ప్రొఫెసర్ అరుణ్ తివారీ, ఇండో అమెరికన్ రేడియేషన్ ఆంకాలజిస్టు దత్తాత్రేయుడు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం తెలంగాణ

### బిఆర్ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

**సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 16 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఆరెకపూడి గాంధీ

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆల్విన్ కాలనీ ఫేజ్ 1,2, ధరణినగర్, చక్రదర్ నగర్, వెంకట పాపయ్యనగర్, కాకతీయ నగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో అరెకపూడి గాంధీ సతీమణి శ్యామలాదేవి, కుమారుడు ప ృథ్వీ గాంధీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీతలు ప్రచారం చేపట్టారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డికాలనీ, అరంభ టౌన్‌షిప్ కాలనీల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

### బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ వద్దు

**సైఫాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:** బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించవద్దని తఎలంగాణ ఆటడ్రైవర్స్ జేఏసీ నేతలు అమానులఖాన్ విజ్ఞప్తి చేశారు. గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మహిళల ఓట్లు పొందాలనే ఉద్దేశ్యంతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామంటూ కొందరు రాజకీయ నాయకులు హామీలు ఇస్తున్నారని, తక్షణమే ఆ హామీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించటం అంటే ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీయటమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అజీముద్దీన్, బీఆర్ఎస్ మైనారిటీ వింగ్ ప్రధాన కార్యదర్శి జహూరుద్దీన్, మహూరియన్ ఖురేషి పాల్గొన్నారు.



ఆందోళనకు దిగిన రైతులు

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అడ్డుకున్న ఫార్మా బాధిత రైతులు

-పోలీస్ బలగాల మధ్య సాగిన ఎన్నికల ప్రచారం

-గో బ్యాక్ కిషన్ రెడ్డి అంటూ రైతుల నినాదాలు

-కొద్దిసేపు రైతులకు పోలీసులకు తోపులాట

**యాచారం నవంబరు 16,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని కుర్మిద్దలో ప్రారంభమైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రచార రథాన్ని ఫార్మా బాధిత రైతులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున రైతులు నినాదాలు చేశారు. కొంతమంది రైతులు ఎమ్మెల్యే ప్రచార రథానికి అడ్డుపడ్డారు. ఎమ్మెల్యే ప్రసంగం ప్రారంభించగానే ఫార్మా బాధిత రైతులు గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతుండగా రైతులంతా అడ్డు చెప్పారు. ఆ గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు, రైతులకు పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. రైతులంతా ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు వాహనాన్ని కదలనియబోమని హెచ్చరించారు. ఓ పక్క బిఆర్ఎస్ శ్రేణులు, మరోపక్క రైతులు ఆందోళన చేపట్టారు. మొత్తం మీద ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ఫార్మా బాధిత గ్రామంలో ఎదురుగాలి వ్యాపించింది. ఫార్మా రైతుల ఆందోళనకు బిఆర్ఎస్ శ్రేణులు ఏమి చేయలేక ఆ గ్రామం నుండి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ఫార్మా రైతుల నుంచి వ్యతిరేక సెగ తగిలింది. ఎమ్మెల్యే ప్రచారం కోసం ఫార్మ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో బలగాలను పెద్ద మొత్తంలో మోహరించారు.



మోండా మార్కెట్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

### రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్‌దే

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**అడ్డగుట్ట,నవంబర్ 16 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మోండా డివిజన్ లోని బండిమెట్టు, జైన్‌భవన్, సజ్జన్‌లాల్‌స్ట్రీట్, టకారబస్తీ, పాట్ మార్కెట్ ప్రాంతంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదయ్యనగర్, బండిమెట్లలో నూతనంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాని ్న ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్నిరంగాలో ్ల అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ ఆకుల రూపహరిక్రిష్ణ, డివిజన్ అధ్యక్షులు నాగులు, ఆకుల హరిక్రిష్ణ, తలసాని సై ్కలాబ్‌యాదవ్, రాములు, జయరాజ్, సత్య నారాయణ, మహేశ్‌యాదవ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

### గండిపేట మండలంలో ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి



రోడ్‌షోలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

### ప్రకాశ్‌గౌడ్ భారీ రోడ్‌షో

**నార్సింగి, నవంబర్ 16 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులు తలారి మల్లేష్‌ముదిరాజ్, పటోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గొల్ల నాగేష్‌యాదవ్, గండిపేట మండల అధ్యక్షులు రామేశ్వరం నర్సింహ, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి, వైస్‌చైర్మన్ గొర్ల వెంకటేష్‌యాదవ్, మేకల ప్రవీణ్‌యాదవ్ తో కలిసి ప్రకాశ్‌గౌడ్ వట్టినాగులపల్లి, ఖానాపూర్, గండిపేట, కోకాపేట, నార్సింగి, మంచిరేవుల గ్రామాలలో భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో కు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. వందలాదిమంది బిఆర్ఎస్ కార్యకర్తల జయ జయ ధ్వానాల మధ్య ఈ రోడ్‌షో ముందుకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు ఇళ్లకు పరిమితమై, సొంత వ్యాపారాలు చేసుకుంటూ ఏనాడు ప్రజల ఇబ్బందులపై పోరాడని నాయ కులు ఇప్పుడువచ్చి ఓట్లువేయాలని అడుగుతుండడం సిగ్గుచేటని, అలాంటి వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు

## ఆసుపత్రికి వచ్చిన మహిళ అదృశ్యం

**చార్మినార్, నవంబరు 16 ప్రభాతవార్త :** పాతబస్తీ పెట్లాబూర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన ఓ మహిళ అదృశ్యమైన సంఘ టన హుస్సేనీఆలం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ నవీన్ కథనం ప్రకా రం... రంగారెడ్డి జిల్లా, పరిగి మండలం, ఖుదవనాపూర్ గ్రామానికి చెందిన ఎన్.శైలు భార్య శాంతమ్మ(40) గతనెల 27న పెట్లాబూర్జు ప్రభుత్వ ఆసు పత్రికి వైద్యం కోసం వచ్చింది. పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యులు శాంతమ్మకు ఆపరేషన్ చేయాల్సి ఉందని చెప్పారు. నవంబరు నెల 4వతేదీన శాంతమ్మకు వైద్యులు ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరిన శాంతమ్మ మూడవ తేదీ తెల్లవారుజామున ఎవరికి చెప్పకుండా వెళ్లి పోయింది. శాంతమ్మ కోసం కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో భార్య శాంతమ్మ కనిపించటం లేదంటూ భర్త ఎన్.సైలు హుస్సేనీఆలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి నుంచి శాంతమ్మ వెళ్లిన సమయంలో పింక్ కలర్ చీర, బ్లాక్ రంగు జాకెట్ ధరించి ఉంది. తెలుగు మాత్రమే శాంతమ్మ మాట్లాడగలదు. హుస్సేనీఆలం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT :: AT HYDERABAD**
**O.S.No. 509 OF 2023**
Between:
**SADANALA SITA RAM BABU & OTHERS ...PLAINTIFFS**
And
**1. The Tahsildar,**
Asifnagar Mandal At Asifnagar, Hyderabad Dist.
**2. All Concerned**
**...DEFENDANTS**
To
**1. The Tahsildar,**
Asifnagar Mandal At Asifnagar, Hyderabad Dist.
**2. All Concerned**
**...DEFENDANTS**
Please take notice that the Plaintiffs have filed the above case, to declare them as legal heirs of **Late SADANALA RAMA RAO & SADANALA BALA SARASWATHI** and issue Legal Heir Certificate to them for the purpose of suit schedule properties in the name of Late SADANALA RAMA RAO & SADANALA BALA SARASWATHI. Any person/s having any objections to the above claim they are directed to appear before the Hon'ble Court **on 15.12.2023 at 10.30 a.m.,** for your appearance and filing objections.
(BY ORDER OF THE COURT)
**Sd/- E.S. VARA PRASAD**
**Advocate**
H.No.3-6-260/1, Himayathnagar, Hyderabad-500 029
**Cell: 9391319607**

**IN THE COURT OF THE HON'BLE II ADDL., JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL., METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI COURTS, UPPAL, AT L.B.NAGAR**
**O.S.NO. 77 OF 2023**
**Between:**
Canara Bank, Nagole Branch, R.R.Dist.,
**...Plaintiff**
**AND**
Smt M.Shoba
**...Defendant**
To
Smt M.Shoba, aged about 58 years, Occ: Business, R/o H.No.4-123/7, Padmavathi Colony, Swaroop Nagar, Uppal, R.R.Dist-500039. Ph No: 9030420812.
Take notice that the above named plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.1,78,056/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **18th December, 2023, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
**//By Order of The Court//**
**N.Venugopala Rao**
**Advocate**
**1-2-234/2/1, Plot No: 2/P, Road No:4, S.R.L.Colony, Kothapet, Hyderabad.**

**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD**
**O.S.NO. 2316 OF 2019**
**Between:**
Canara Bank, Pathergatty Branch, Hyderabad.
**...Plaintiff**
**AND**
Smt K.Anitha and another
**...Defendant-1**
To
1. Smt K.Anitha W/o K.Ganesh, aged about 44 years, Occ: Saree Business, R/o H.No.22-6-382, J.J.Nagar, Mir-Alam Mandi, Hyderabad. Ph No : 9542378110.
Take notice that the above named plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.1,29,075/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **28th November, 2023, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
**//By Order of The Court//**
**N.Venugopala Rao**
**Advocate**
**1-2-234/2/1, Plot No: 2/P, Road No:4, S.R.L.Colony, Kothapet, Hyderabad.**

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT HYDERABAD**
**I.A. No. 109 of 2023**
**In**
**O.S. No. 2221 of 2023**
**BETWEEN**
Smt. K. Usha Rani **...Plaintiff**
**And**
Mr.K Sunil Kumar Reddy & 3 others
**...Defendants**
It is to inform that our Client Smt. K. Usha Rani, W/o K. Venugopala Rao, aged 68 yrs, R/o H.No. 8-3-216/2, Srinivasa Colony (West), S.R. Nagar, Ameerpet, Hyderabad - 500038, (Plaintiff) has filed suit for partition, separate possession and cancellation of sale deeds against you Defendant No.2 i.e. Smt. Putta Laxmi Devi, W/o Late. Sri. Putta China Gurumurthy, Aged 60 Yrs, Occ: Housewife, R/o H.No. 8-3-231/C/176, Krishna Nagar, Yousfguda, Hyderabad - 500045 and Sri Mr.K Sunil Kumar Reddy (D-1) S/o Sri.Dr. K. Venkatrami Reddy, R/o Plot No.12, Union Bank Colony, Raod No.3, Banjara Hills, Hyderabad-500034, and 2 others (Defendants) in Hon'ble XXI CITY CIVIL COURT: AT HYDERABAD, I.A. No. 109 of 2023 In O.S. No. 2221 of 2023.
Hence please take Notice. The matter is posted/listed on 20/12/2023, at 10.30 A.M. for your appearance (D-2) in person or through your counsel.
**(BY THE ORDER OF THE HON'BLE COURT)**
**M/s. PRASAD ASSOCIATES**
**K. NAGENDRA PRASAD,**
**M. HARINDRANATH**
**G. SATYANARAYANA REDDY,**
Advocates
COUNSEL FOR PLAINTIFF,
**Cell No: 92472 16634, 98490 94467,**
Office: 8-3-214/38/3, Srinivas colony (West), S.R. Nagar, Ameerpet, Hyderabad, Telangana - 500045.
E-mail: naagendraadv@gmail.com

# చేయి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి... ఏడాదిలో సమస్యలను పరిష్కరిస్తా : మల్‌రెడ్డి రంగారెడ్డి


అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఎన్నికల ప్రచారంలో మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు


గండిమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న రంగారెడ్డి తదితరులు

**హయత్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** చేయి గుర్తుకు ఓటువేసి తనను గెలిపిస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంతో పాటు జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంలో ఆయన గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయనకు పార్టీ శ్రేణులు భారీ గజమాలతో స్వాగతం పలికాయి. గండిమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంగా మారినా అబ్దుల్లా పూర్‌మెట్‌లో కనీసవసతులు లేవన్నారు. ఎక్కడ చూసినా మురుగు కనిపిస్తోందన్నారు. జాతీయ రహదారిపై ఉన్న అబ్దుల్లాపూర్‌మెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మండల కేంద్రంలో రోడ్లన్నీ దుర్భరంగా ఉన్నాయని, వీధిదీపాలు సైతం సరిగా లేవన్నారు. ఇక జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. సమస్యలకు నిలయంగా మారిందన్నారు. అవసరమైన మేర నిధులను అందించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వసూళ్లకు ప్రాధానమిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలి వేశారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల ద్వారా తిరిగి తెలంగాణలో ప్రజా పాలన తీసుకువస్తామని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయిగుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలో ప్రజలంతా చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఏడాదిలో సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని, కాంగ్రెస్ పార్టీ మెనిఫేస్టోలోని ఆరు గ్యారెంటీలతో ప్రజల జీవితాలు తేజోవంతమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బూర రేఖమహేందర్‌గౌడ్, జడ్పీటీసీ బింగిదాసుగౌడ్ నాయకులు బూర చంద్రంగౌడ్, మహ్మద్ గౌస్‌పాషా, ప్రవీణ్‌కుమార్‌గౌడ్, దండెం రాజశేఖర్‌రెడ్డి, భాస ౖరాచారి, జిల్లా మైనార్టీసెల్ జనరల్ సెక్రటరీ మహ్మద్ మేరాజ్, కౌన్సిలర్లు పసుల రాజేందర్, పండుగుల జయశ్రీరాజు తదితరులు పాల్గొన్నారు.

# తాను చేసిన సేవలను గుర్తించి గెలిపించాలి: సబితారెడ్డి


పార్టీలో చేరిన యువకులకు కండువాలు వేస్తున్న సబితా ఇంద్రారెడ్డి


నందిహిల్స్‌లో పార్టీ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకున్నా.. ఇక్కడి ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహోరాత్రులు పని చేశా.. ఈ ఎన్నికల సమయంలో ప్రజలు తాను చేసిన సేవలను గుర్తించి గెలిపించాలని బిఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఓటర్లను కోరారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని నందిహిల్స్ చౌరస్తా సమీపంలో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ముద్దా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారసభకు మంత్రి హాజరై బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ సభలో ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనకు ప్రత్యర్థిగా ఉన్న ఒక నాయకుడు చెల్లని రూపాయి అనీ ఆశించిన చోట టిక్కెట్ లభించక గత్యంతరం లేక ఇక్కడి నుండి పోటీ చేస్తున్న అతను ఇక్కడ చెల్లుతాడా?అంటూ ఎద్దేవాచేశారు. నియోజకవర్గంలో కరోనావచ్చిన సమయంలో ప్రజలను పట్టించుకోని నేతలు ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయనీ స్వార్థంతో వస్తున్నారనీ.. నాడు భారీ వర్షాల వల్ల వరద ముంపు అయిన ప్రాంతాల్లో నేడు పోటీ చేస్తున్న నాయకుడు ఒకరు ట్రాక్టర్‌లో తిరిగితే తాను మాత్రం మోకాలి లోతు నీటిలో తిరిగి ప్రజల సాధక బాధలు తెలుసుకొని తీర్చానని ఆమె వివరించారు. రేపు ఎన్నికలు అయిన తర్వాత పోటీలో ఉన్న ఈ నాయకులు కనిపించరని ఆమె అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసిన తనకు మరోసారి అవకాశం కల్పిస్తే సిఎం కెసిఆర్ ఈ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నియోజకవర్గంలో నెరవేరుస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ధనలక్ష్మి రాజ్‌కుమార్, రామిడి నర్సిరెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, పల్లె పాండుగౌడ్, అర్కల కామేష్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, స్థానిక 8, 9, 10, 11 డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

# కెఎల్‌ఆర్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి


సభలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి


కెఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు వేముల నర్సింహ, అక్కి మాధవి, కో-ఆప్షన్ మెంబర్ వేముల ఎల్లమ్మ

**ఎల్‌బినగర్, సరూర్‌నగర్, నవంబరు 16 ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమాన్ని కోరుకునే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డిఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీ ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆర్య వైశ్య ఫైర్‌బ్రాండ్ కల్వ సుజాత, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న నిర్మల గణేష్‌నేత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మ్యాడం సుధాకర్‌గుప్తా, అయిత అంజయ్య, గంప జగన్, దామోదర్‌గుప్తా,మాలే అనిల్,రాంకిషన్, శుభాకార్, కృష్ణమూర్తి, రమణయ్య, దండు ప్రకాష్, దాచేపల్లి శ్రీనివాస్, గ్రీన్‌హిల్స్, మాలే శ్రీమన్నారాయణ, పురుషోత్తం, ఏవూరి రాజ్యలక్ష్మి, లక్ష్మీసుబ్రమణ్యం, శ్రావణ్, తమ్మాన్న శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాయవాదుల మద్దతు...** మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దామోదర్‌రెడ్డి,శేషికాంత్, రహమత్‌సింగ్ పాల్గొన్నారు.

**కెఎల్‌ఆర్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి...** మహేశ్వరం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిచెన్నగారి లక్ష్మారెడ్డిని ఈ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి గెలిపించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. కెఎల్‌ఆర్‌కు మద్దతుగా చల్లా సమక్షంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని దాసరి నారాయణరావు కాలనీకి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్ళ బిఆర్‌ఎస్ పాలన పట్ల ప్రజలు విసిగిచెంది ఉన్నారనీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఈ సారి కెఎల్‌ఆర్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

**కాంగ్రెస్ కార్యాలయాలను ప్రారంభించిన పారిజాత**

కెఎల్‌ఆర్‌కు మద్దతుగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ, నాదర్‌గుల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె కెఎల్‌ఆర్ సతీమణి విజయ లక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో బోయపల్లి రాఘ వేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీకి పెరుగుతున్న ప్రజాధరణ


ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మధుయాష్కి తదితరులు

**వనస్థలిపురం, నవంబర్ 18 ప్రభాతవార్త :** హస్తం గుర్తుకు ఓటేద్దాం అవినీతి లేని ఎల్‌బినగర్‌కు బాటేద్దాం...అనే శీర్షికతో సమావేశమైన పలువురు న్యాయవాదులు, రిటైర్డ్ న్యాయమూర్తులు. వివిధ రంగాల నిపుణులు, ఉద్యోగులు. మధుయాష్కీగౌడ్‌పై జరిగిన అక్రమ సోదాల దాడిని ఖండిస్తూ, మేమంతా మీకు న్యాయపరంగా తోడుంటామని, అధికారులు నియయ నిబంధనలు పాటించకుండా అధికార పార్టీ నేతలకు కొమ్ము కాస్తే, సంబంధిత అధికారులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నియమాలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ నేను కూడా ఒక న్యాయవాదినని, ఈ గులాబీ గుండాలకు భయపడే వ్యక్తిని కాదని, నన్ను గుండెల్లో పెట్టుకున్న నా ఎల్‌బినగర్ గడ్డ ప్రజల మద్దతు నా వైపు ఉందన్నారు. మీరెన్ని కుట్రలు చేసినా, ప్రచారానికి అడ్డుపడ్డ రేపు ఎమ్మెల్యేగా గెలవడం తథ్యమన్నారు. ప్రజలు నీ మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరని, మార్పు కోరుకుంటున్నారని, మదన్న రావాలంటున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాద్రి, అడ్వకేట్ కరణ్, వెంకటేష్‌యాదవ్, సుధాకర్‌గౌడ్, నిరంజన్, రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్‌లో నేడు బిఎస్‌పి బహిరంగ సభ: కొత్త మనోహర్‌రెడ్డి


బహిరంగ సభ వివరాలు వెల్లడిస్తున్న కొత్త మనోహర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించే బిఎస్‌పి బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ పార్టీ అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయిరాంనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిఎస్‌పి అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు మహేష్‌చారి, గుడ్ల శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అధికారం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : బిఎల్‌ఆర్


ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు


బిఎల్‌ఆర్‌కు మద్దతు తెలుపుతున్న శ్రీ సాయి వెల్ఫేర్ అసోసియేషన్

**ఉప్పల్, నాచారం, నవంబర్ 18 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు హబ్సిగూడ డివిజన్ కాకతీయనగర్, పిఅండ్‌టి కాలనీ మీదుగా పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీతోనే ఉప్పల్ నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్, బిజెపిలు పేద ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రెండు నెలల క్రితం హబ్సిగూడ ఒయు బస్తీలో నడిచేందుకు కూడా రోడ్డు లేదని, వెంటనే మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ.40 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఉప్పల్‌లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వి.యాదగిరి, కైలాసపతిగౌడ్, కె.సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిఎల్‌ఆర్‌కు అపూర్వ స్పందన : శ్రీధర్‌రెడ్డి...** ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన మన బస్తీ, మన బిఎల్‌ఆర్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ పాత భరత్‌నగర్, కుమ్మరిబస్తీలో మన బస్తీ, మన బిఎల్‌ఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని, పేదలకు ఎన్నో పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, పోగుల దయాకర్‌రెడ్డి, అరటికాయల భాస్కర్, పి.జితేందర్‌రెడ్డి, మేకల మధు, అన్య బాలకృష్ణ, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ సాయి వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు...** బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ ఆద్వర్యంలో నాచారం శ్రీ సాయినగర్ సాయి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బీఆర్‌ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు పేర్కొంటూ, స్థానిక సమస్యలను పరిష్కరించాలని బిఎల్‌ఆర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి దిశగా వెళుతున్న బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఎన్నికల శంఖారావం


ప్రచారంలో భాగంగా సుధీర్‌రెడ్డికి మహిళలు హారతులు పడుతున్న దృశ్యం


కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళను కోరుతున్న దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, సైదాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త:** ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హస్తినపురం డివిజన్ జనార్ధన్‌రెడ్డినగర్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డినగర్, భూపేష్‌గుప్తానగర్, ఆదర్శనగర్‌నగర్, వాంబేకాలనీ, నందనవనం, ఇంద్రసేనారెడ్డినగర్, దేవినగర్ కాలనీలలో ఇంటి ఇంటికి తిరుగుతూ పాదయాత్ర చేశారు. సుధీర్‌రెడ్డి ప్రచారానికి అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. డప్పుచప్పుళ్లు, ఆటలు, పులవర్షంతో ఆదరిస్తూ, మహిళలు మంగళ హారతులు పట్టి, నుదుటన కుంకుమ తిలకం దిద్ది శాలువాలు, పులమలాలతో ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొన్నిచోట్ల కాలనీ సంఘాలు, అసోసియేషన్లు, బస్తీవాసులు, స్వచ్ఛందసంస్థలు ముందుకు వచ్చి కారుగుర్తుకు ఓటు వేస్తామని తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. సిఎం కేసీఆర్ మేనిఫెస్టో చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అని సుధీర్‌రెడ్డి తెలిపారు. సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకొనివెళ్తా అని తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సిఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ వేల కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేసామని తెలిపారు. మరికొన్నీ సమస్యలున్నాయని వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎల్బీనగర్ చౌరస్తా అని ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. ఎస్ఆర్‌డిపీ పనుల్లో భాగంగా చాలా వరకు పనులు తుదిదశకు చేరుకోవడం జరిగింది అని తెలిపారు. దాదాపు అన్ని ఫ్లైఓవర్లు,అండర్ పాస్ పనులు పూర్తి కావడం జరిగింది. రాబోయే రోజుల్లో మెట్రో రైలును హయత్‌నగర్ వరకు తీసుకుపోవడానికి కృషి చేస్తామనా ్నరు. నాగోల్ దగ్గర నూతన సైకిల్ ట్రాక్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్నవారికి 58, 59 జీ.ఓ. తీసుకువచ్చామన్నారు. 118 జీ.ఓ.తెచ్చి రిజిస్ట్రేషన్‌సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఊరట కలిగించామన్నారు. కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ స్థలంలో 1200 కోట్ల రూపాయల వ్యయంతో 1000 పడకలతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నాగోల్ ఫతుల్ల గూడ వద్ద అంతర్జాతీయ స్థాయిలో స్మశానవాటిక నిర్మించడం జరిగింది అని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని, నియోజకవర్గం మీద పట్టులేని నాయకుల మాటలు నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్‌రెడ్డి, పద్మ శ్రీనివాస్‌నాయక్, సత్యంచారి, ఆదిలక్ష్మి, శ్రీనివాస్‌యాదవ్, ఉదయ్ రెడ్డి, శివారెడ్డి, పళ్ళం శ్రీనివాస్, అనిత, నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కారు గుర్తుదే విజయం: దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి...** ఎల్‌బినగర్‌లో కారు గుర్తుదే విజయమని దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పోచమ్మగడ్డ, మారుతీనగర్, దుర్గాభవానినగర్, ఎస్‌జిఆర్ కాలనీ, సుల్తాన్ వాల్యా, ముస్లిం బస్తీ, కటికోనికుంట తదితరప్రాంతాల్లో నల్ల రఘుమారెడ్డితో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించి మరోసారి ఎల్‌బినగర్ అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ముడుపు రాజిరెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, వింజమూరి రాఘవాచారి, ఒరుగంటి వెంకటేష్, రవి ముదిరాజ్, శ్రీనాథ్, శ్రీనివాస్, ప్రభాకర్, ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి : బిజెపి అభ్యర్థి అందెల


అందెలకు మంగళహారతి ఇచ్చి విజయతిలకం దిద్దుతున్న మహిళలు

**సరూర్‌నగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఈ సారి తనకు కల్పించాలని బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఓటర్లను కోరారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధకాలనీలు, పాత గ్రామంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ ఆధ్వర్యంలో పార్టీకి చెందిన పెద్దలైన మాజీ ఎంపిటిసి సిద్దాల దశరథ, పలువురు కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఆయన సర్వోదయనగర్ కాలనీ నుండి ప్రచారం ప్రారంభించారు. ముందుగా ఆయన స్థానిక సాయిబాబాఆలయంలో పూజలు చేసి పలు కాలనీల గుండా మీర్‌పేట్ పాత గ్రామం వరకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములుయాదవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలద్వారా నియోజకవర్గంలో మార్పు తేవాలన్నారు. నియోజకవర్గంలో స్థానికుడినైన తనను ఆదరించి గెలిపిస్తే ప్రజల సంక్షేమానికి, వారి ప్రాంతాల అభివృద్ధికి పాటుపడతానని అందెల స్పష్టం చేశారు. ముఖ్యంగా మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల లో పెరిగిన ఇంటి పన్నులను తగ్గిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కీసర గోవర్ధన్‌రెడ్డి, సూల ప్రభాకర్, కోడూరు సోమేశ్వర్, గాజుల మధు, కీసర హరినాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నీలా రవినాయక్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, కరుణానిధి, చెవ్వ శ్రవణ్, మద్ది సబితారెడ్డి, పసునూరి బిక్షపతిచారి, భీంరాజ్, యాదగిరి యాదవ్, విక్కీ సాగర్, తుమ్మల రమేష్, ముఖేష్ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# లావాదేవీలపై అధికారుల నిఘా

**ఎల్‌బినగర్, నవంబరు 16 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు చేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపడుతుంది. ఓటర్లను ప్రబు ప్రలోభాలకు గురి చేసి వారిని తమవైపు తిప్పుకునేందుకు చేసే ప్రయత్నాలను కూడా అడ్డుకునేందుకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టింది. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఎన్నికల సందర్భంగా పలు పోస్టులను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టి నగదు తరలించే వారిని పట్టుకున్నారు. ఓటర్లను ప్రోలోవ పెట్టడంలో భాగంగా అభ్యర్థులు బ్యాంకు ఖాతాల ద్వారా నగదును బదిలీ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలపై కూడా ఎన్నికల సంఘం నిఘా పెట్టింది. బ్యాంకు ఖాతాల ద్వారా అధిక మొత్తంలో లావాదేవీలు జరుగుతున్న ఖాతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అభ్యర్థులు వారి బంధువుల నుంచి ఆన్లైన్లో ద్వారా జరిగే డిజిటల్ ఖాతాల ద్వారా నుంచి జరిగే లావాదేవీలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

**ఎల్‌బినగర్, నవంబరు 16 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయించడం జరిగిందని ఎల్బీనగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొత్తం 48 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రధాన పార్టీలు బిఎస్పి అభ్యర్థి గువ్వల సాయికి ఏనుగు గుర్తు, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి కారు గుర్తు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్‌కు చెయ్యి గుర్తు, బిజెపి పార్టీ అభ్యర్థి సామ రంగారెడ్డికి కమలం పువ్వు గుర్తు కేటాయించినట్లు పంకజ తెలిపారు. అదే విధంగా గుర్తింపు పొందిన పార్టీల 22 మంది అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మరో 20 మంది అభ్యర్థులకు గుర్తింపులను కేటాయించడం జరిగిందన్నారు.

# అధికార పార్టీ కబ్జాదారులను తరిమి కొట్టాలి : బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి, పవన్ కుమార్

**ఎల్‌బినగర్, నవంబరు 16 ప్రభాతవార్త :** అధికార బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని వారిని తరిమికొట్టాలని ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ పరిధిలోని ఆర్టీసీకాలనీ, శివశంకర్‌కాలనీ, శ్రీశంకర్‌కాలనీ, శివగంగకాలనీలలో ఎల్బీనగర్ నియోజకవర్గం సామ రంగారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాకోరుల బిఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, ఎల్బీనగర్ నియోజకవర్గం అధికారపార్టీ నాయకుల చేతిలో కబ్జాలతో నిండిపోయిందని, ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్‌లో అభివృద్ధి జరగాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని, ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో కాలనీవాసులు సామ రంగారెడ్డికి హారతులతో స్వాగతం పలికి మద్దతు తెలిపారు. రౌడీరాజ్యానికి కాలంచెల్లిందని, ప్రజాస్వామ్య ఎల్‌బీనగర్‌కోసం బీజేపీని అధికమెజార్టీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో పెంటరెడ్డి, యోగేందర్‌రెడ్డి, శివచారి, కిరణ్‌గౌడ్, అంబాల మల్లేష్, రమేష్‌చారి, భీమ్‌రాజ్, నాయకులు మంచి రాజేష్, సుందర్‌నారాయణ, ఉపేందర్‌సింగ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.